సూర్య
www.suryaa.com
16వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 23 సెప్టెంబర్ 2022 : పేజీలు 8

# అభివృద్ధిలో నం.1

- తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం
- అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం : ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ
- మాదాపూర్, హాఫీజ్ పేట్,కొండాపూర్ డివిజన్‌లలో ఆసరా ఫించన్ కార్డుల పంపిణీ






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా ఫించన్లు భరోసా కల్పిస్తున్నా యని ప్రభుత్వ విప్,శే రిలిం గంపల్లి శాసన సభ్యులు ఆరె కపూడి గాంధీ అ న్నారు. గురు వారం హాఫీజ్ పెట్ డివిజన్, మా దాపూర్ డివి జన్‌లలో 1000 మంది కొత్తగా ఆసరా పించన్ల లబ్ధిదారులకు విప్ గాంధీ, చందాన గర్ సర్కిల్ డీసీ సుదాంషు,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి ,కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి గుర్తిం పు కార్డులను పంపిణీ చేశారు.అనంతరం కొండాపూర్ డివిజన్ లో 551 మంది లబ్ధిదారులకు శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ వెంకన్న,ప్రాజెక్టు ఆఫీసర్ మాన్వి , కార్పొరేటర్ హమీద్ పటేల్ లతో కలిసి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు వృాఎద్ధులకు కేవలం రూ.200, దివ్యాంగులకు రూ.500లు పింఛన్లు మాత్రమే ఇచ్చేవారని.. నేడు సీఎం కేసీఆర్ వృాఎద్ధులకు రూ.2వేలు, దివ్యాంగులకు రూ.3వేల పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు.సంక్షేమంలో తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శవంతంగా

మిగతా 2లో

## మానవ ప్రేరిత వాతావరణ మార్పు

# ప్రకృతికి ప్రమాదం

- ఈ దుష్ప్రభావాలను తగ్గించడానికి మేధావులు కృషి చేయాలి
- పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు ఈఎస్‌సిఐ చొరవ అభినందనీయం : తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఉద్బోధ
- భావితరాలకు మంచి ప్రకృతిని అందిద్దాం : డాక్టర్ రామేశ్వర్రావు
- గచ్చిబౌలిలోని ఈఎస్‌సిఐలో మూడ్రోజులు అంతర్జాతీయ సదస్సు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మానవ ప్రేరిత వాతావరణ మార్పు ప్రకృాఎతికి ఎంతో ప్రమాదకరమని, ఇది యావత్ మానవ మనుగడకు, సమస్త ప్రాణికోటిని ప్రభావితం చేస్తోందని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని కాపాడకపోవడం వల్ల సముద్రాలు కూడా వేడెక్కుతున్నాయని, ఇదిలాగే కొనసాగితే రాబోయే ఉపద్రవాన్ని కూడా ఊహించలేమని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో పర్యావరణ వ్యవస్థలపై వాతావరణ మార్పు ప్రభావం ' ఉపశమనం అనుసరణ అనే అంశంపై మూడురోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సోమేష్కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించి ప్రసంగించారు.

మిగతా 2లో

## ప్రజా సంగ్రామ యాత్రకు

# ప్రజల నీరాజనాలు

- గజమాలలు, శాలువాలతో బండి సంజయ్‌కి సత్కారం
- పాదయాత్ర సందర్భంగా పూల వర్షం కురిపించిన బిజెపి శ్రేణులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 4వ విడత పాదయాత్ర ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం చేరుకు న్న సందర్భంగా బుధవారం రాత్రి బిజెపి కార్పోరేటర్లు,

మిగతా 2లో

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## సచివాలయానికి డా.బీఆర్ అంబేద్కర్ పేరు చరిత్రాత్మక నిర్ణయం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రాష్ట్ర నూతన సచివాలయానికి డా.బీఆర్ అంబేద్కర్ గారి పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని చేవెళ్ల ఎమ్మెల్యే, జలమండలి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ కాలె యాదయ్య పేర్కొన్నారు. అంబేద్కర్ గారికి ఇది అపూర్వ గౌరవమని ఆయన అన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తూ జలమండలి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జలేమండలి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలె యాదయ్య హాజరయ్యారు. జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా మన ప ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు జలమండలి ఉద్యోగుల తరవున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ ఏ.ఉదయ్ కుమార్, నాయకులు సి.రాజు, సీహెచ్.జంగయ్య, బీఆర్ శ్రీనివాస్, మొగులయ్య, ప్రేమ్ కుమార్, దుర్గాప్రసాద్, సత్యవర్ధన్, జములా నాయక్, సక్క శేఖర్, పెద్ద ఎత్తున జలమండలి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పాదయాత్ర గ్రాండ్ సక్సెస్

● ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేసిన వారికి ధన్యవాదములు ● మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



జగద్గిరిగుట్ట, మేజర్ న్యూస్: తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల కష్టనష్టాలను తెలుసుకునేందుకు భారతీయ జనతా పార్టీ ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో ప్రజా సంగ్రామ యాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ఒకటి, రెండు, మూడు, నాలుగు విడతలు భారీ సక్సెస్ కావడమే కాక ప్రజలకు మనోధైర్యాన్ని ఇవ్వడంలో సిద్ధహస్తులైనటువంటి తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంటే అధికార టీఆర్ఎస్ పార్టీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై ప్రజాసంగమ యాత్రలో దాడులకు పూనుకుందని ఆరోపించారు. మరోవైపు మరోవైపు అధికార టీఆర్ఎస్ పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసిందని అన్నారు. బండి సంజయ్ పాదయాత్రలో ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, చదువుకుంటున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అరకొర వసతులు, రోడ్లు, డ్రైనేజీ, నిరుద్యోగ సమస్య, వీఆర్ఏల గోడు, అధికార పార్టీ నాయకులకు కబ్జాలు, అదేవిధంగా కులవృాఎత్తులపై ఆధారపడి బతుకు వెళ్ళదీస్తున్న వారి సమస్యలు పాదయాత్రలో బండి సంజయ్ కి తెలియజేశారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తలపెట్టిన నాలుగు విడతల ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొని విజయవంతం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకించి ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహారాష్ట్రలోని తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న రాగం దంపతులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మహారాష్ట్ర తుల్జాపూర్ లోని ప్రతిష్టాత్మకమైన శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారిని గురువారం శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాగం దంపతులతో పాటు రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాకన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుద్ యాదవ్,, రాగం అభిషేక్ యాదవ్ లకు అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని రాగం దంపతులు అమ్మవారిని వేడుకున్నారు.

## మౌలానా బాబాను మర్యాద పూర్వకంగా కలిసిన హొంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం పనామాచౌరస్తాలోని మౌలానా బాబా నివాసానికి రాష్ట్ర హోమ్ మంత్రి మహమూద్ అలీ, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత, ఎల్బీనగర్ తెరాస ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌లు వెళ్లి బాబాను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సుల తీసుకున్నారు. కార్యక్రమంలో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్, కైసర్, త్రివేది, సుర్వి రాజుగౌడ్, పోచబోయిన జగదీష్‌యాదవ్, ఉదయ్‌గౌడ్, సందీప్, వీరన్నయాదవ్, అఖిల్, సాయి, సుజిత్, మహిపాల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా చిలుక మధుసూదన్‌రెడ్డి నియామకం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రతినిధిగా ఇబ్రాహింపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన చిలుక మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. టీ. పిసిసి ఇబ్రాహింపట్నం ప్రతినిధులుగా మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు చిలుక మధుసూదన్‌రెడ్డిని అధిష్టానం నియమించడంజరిగింది. టీ. పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అనుచరుడు గా ఉన్న చిలుక మధుసూదన్‌రెడ్డిని నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మధుసూదన్‌రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో కీలకంగా పని చేశారు. విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పట్ల పెద్ద ఎత్తున పోరాటం చేసి వారి సమస్యల సాధనలో క్రియాశీల పాత్ర వహించడం జరిగింది. వారి సమస్యల పట్ల జైలుకి అనేక సార్లు వెల్లిన సందర్భాలు ఉన్నాయి. పలు కేసులు కూడా అతనిపై ఇంకా ఉన్నాయి. అప్పట్లో రేవంత్‌రెడ్డితో పాటు మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్‌గాంధీ సమోంలో కాంగ్రెస్ పార్టీలో

### పట్నంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా : చిలుక

చేరడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు ఇబ్రాహం పట్నం నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారు. ఎనుముల రేవంత్‌రెడ్డి ఏ కార్యక్రమం పిలుపు ఇచ్చినా మధుసూదన్‌రెడ్డి బృందం క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేయడంలో ముందు ఉండటం జరుగుతుంది. గురువారం ఆయన నియోజకవర్గం ప్రజా ప్రతినిధులను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను టీ పిసిసి నూతన ప్రతినిధిగా నియమించినందుకు ముఖ్యంగా టీ పిసిసి అధ్యక్షులు, నా అభిమాన నాయకుడు రేవంత్‌రెడ్డికి, ఇబ్రాహింపట్నం నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డిలకు దన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇబ్రాహింపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో సైనికుడులా పని చేస్తానని, కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పని చేస్తానని, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తానన్నారు. అతి చిన్న వయస్సులో తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు చిలుక మధుసూదన్‌రెడ్డి.

## అసంఘటిత కార్మిక రంగ సంస్థలపై అక్టోబర్ నుంచి ఎన్ఎస్ఓ సర్వే




జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): జాతీయ గణాంక కార్యాలయం అధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ నుంచి అసంఘటిత కార్మిక రంగ సంస్థలపై వార్షిక సర్వే ని నిర్వహిస్తున్నట్టు ఎన్ఎస్ఓ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జి.సతీష్, కార్యాలయ సంచాలకులు శివ పార్వతి రెడ్డి లు తెలిపారు. యూసఫ్ గూడా నిమ్స్ మే లో ఎన్ఎస్ఓ ప్రాంతీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సర్వే 4 దశలు ఉన్నాయని, తొలిదశ లో అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ వరకు, రెండవ దశ జనవరి 23 నుంచి మర్చి వరకు, మూడో దశ ఏప్రిల్ నుంచి జూన్ వరకు, నాలుగవ దశ జులై నుంచి సెప్టెంబర్ 23 వరకు నిర్వహిస్తామన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు తరలివెళ్లిన బిఎన్‌రెడ్డి బిజెపి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజా సంగ్రామ యాత్ర 4 వ విడత ముగింపు సందర్భంగా పెద్దఅంబర్‌పేట ఎల్‌పిటి గ్రౌండ్‌లో నిర్వహించిన సభకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ బిజెపి ఛీఫ్ బండి సంజయ్ నాయకత్వంలో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 4విడత పాదయాత్ర ఎల్బీనగర్ నియోజకవర్గంలో దిగ్విజయంగా సాగిందన్నారు. కాలనీలలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పడుతు పూల వర్షం కురిపించారన్నారని ఆయన తెలిపారు.

# నిరుపేదల కోసం మొదటిసారిగా సంపూర్ణ ఆరోగ్య కార్యక్రమం

## దీర్ఘకాలిక వ్యాధుల కోసం శరీర అధిక బరువును తగ్గించడం మరియు పోషకాహారంతో చికిత్స



హైదరాబాద్, మేజర్ న్యూస్ : డయాబెటిస్, హైపర్‌టెన్షన్, కార్డియోవాస్కులర్, క్యాన్సర్, థెరాయిడ్,క్రానిక్ కిడ్నీ డిసీజ్ వంటి నాన్-కమ్యూనికబుల్ దీర్ఘకాలిక వ్యాధులు నగరంలో అంటువ్యాధి స్థాయికి చేరుకున్నాయి. అవగాహన స్థాయిలు మరియు ఆరోగ్య సంరక్షణ అంతగా అందుబాటులో ఉండని నిరుపేద వర్గాలలో కూడా ఇవి అధికంగా ఉంటున్నాయి. నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్‌హెచ్‌ఎఫ్), బషీర్ సర్వర్ బాబు ఖాన్ ట్రస్ట్ (బిఎస్‌బిటి) సహకారంతో పేదవారి కోసం హోలిస్టిక్ వెల్‌నెస్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.
హోలిస్టిక్ వెల్‌నెస్ ప్రోగ్రామ్ అనేది జనవరి 2022 నుండి పట్టణ మురికివాడలలో ఎన్‌జివోచే నిర్వహించబడుతున్న నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సిడిలు) నివారణ మరియు నియంత్రణలో భాగం.హోలిస్టిక్ వెల్‌నెస్ ప్రోగ్రామ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా రిస్క్-అసెస్‌మెంట్‌ను కలిగి ఉంటుంది, ఇందులో బిఎమ్ఐ, పొట్టచుట్టూ ఏర్పడే కొవ్వు, చర్మం కింద ఏర్పడే అధిక కొవ్వు,బేస్ మెటబాలిక్ రేట్ (బిఎమ్ఆర్) మొత్తం ఆరోగ్య స్థితి మరియు మధుమేహం, హైపర్‌టెన్షన్ లేదా రెండిరటిలో తెలిసిన సందర్భాల్లో మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధి నియంత్రణను అంచనా వేయడానికి కొలుస్తారు.కీ హెల్త్ మ్యాట్రిక్స్ అంచనా వేయబడిన తర్వాత, మంచి శిక్షణ పొందిన మరియు అర్హత కలిగిన క్లినికల్ న్యూట్రిషనిస్ట్ కమ్ వెల్‌నెస్ కోచ్ ద్వారా కౌన్సెలింగ్ చేయబడుతుంది. అధిక బిఎమ్ఐలతో పాటు ఊబకాయం ఉన్నట్లు గుర్తించిన పాల్గొనేవారికి అనుకూలీకరించిన ఆహార ప్రణాళికలు,శారీరక శ్రమపై మార్గదర్శకత్వం అందించబడుతుంది.కీలకమైన జీవక్రియ విధులను తనిఖీ చేయడానికి మరియు దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉత్పన్నమయ్యే ఏవైనా సమస్యలను ముందుగానే పరిష్కరించడానికి అవసరమైన ల్యాబ్ పరీక్షలతో పాటు రెగ్యులర్ ఫాలో అప్ మరియు క్లోజ్ మానిటరింగ్ క్రమానుగతంగా చేయబడుతుంది. మొక్కల ఆధారిత ప్రోటీన్లు, విటమిన్లు వంటి పోషకాహార సప్లిమెంట్లు పాల్గొనేవారికి వాస్తవ ఖర్చు ఆధారంగా అందించబడతాయి.సుమారు 6 నెలల పాటు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న తర్వాత నేను డయాబెటిస్‌ను సహజంగా తగ్గించుకుని వ్యాధి నుండి విముక్తిడిని అయ్యాను మరియు మేము ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాము, మరీ ముఖ్యంగా తక్కువ అవగాహన స్థాయిలు మరియు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందు బాటులో లేని బలహీన వర్గాలకు మరింత చేరువ య్యేందుకు ప్రయత్నిస్తున్నా మఅని ముజ్తబా హసన్ అస్కారి, హెల్పింగ్



హ్యాండ్ ఫౌండేషన్ అన్నారు. ఆసక్తి ఉన్న రోగులు ఫోన్ : 092810 16359 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చు మరియు కౌన్సెలర్‌లు రోగికి సమీపంలో ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను కేటాయిస్తారు.స్క్రీనింగ్ సర్వే డేటాగత మూడు నెలల్లో, స్వచ్ఛంద సంస్థ హసానగర్ స్లమ్, చింతల్‌మెట్ తాడ్‌బండ్ క్రాస్‌రోడ్‌లలో మూడు స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించింది, ఇక్కడ తోవుడు బండ్ల విక్రేతలు మరియు రోజువారీ వేతన జీవులు ఎక్కువగా ఉన్నారు.వైద్యులు, డెటీషియన్లు, నర్సులు మరియు పారామెడికల్‌ల బృఎందం ఈ రకమైన మొదటి రోడ్‌సైడ్ క్యాంపులలో మొత్తం 750 మందికి పైగా 30 సంవత్సరాలు పైబడినవారిని ర్యాండమ్‌గా పరీక్షించారు.పరీక్షించబడిన నమూనాలో 28% మంది ఆరోగ్యంగా ఉన్నట్లు కనుగొన్నారు, 36% మంది 25 కంటే ఎక్కువ బిఎమ్ఐతో అధిక బరువుతో వున్నట్లు కనుగొనబడిరది.20% మంది 28 నుండి 30 మధ్య ఎక్కువ బిఎమ్ఐతో గ్రేడ్ 1 ఊబకాయంతో, 30 కంటే ఎక్కువ బిఎమ్ఐతో 7% మంది గ్రేడ్ 2 ఊబకాయంతో మరియు 35 కంటే ఎక్కువ బిఎమ్ఐతో 5% మంది గ్రేడ్ 3 ఊబకాయంతో ఉన్నట్లు కనుగొన్నారు.68% అధిక బరువు మరియు ఊబకాయం ఉన్నవారిలో, సగానికి పైగా ఇప్పటికే అనారోగ్య మరియు సహ-అనారోగ్య పరిస్థితులను కలిగి ఉన్నట్లు కనుగొనబడిరది, ప్రధానంగా మధుమేహం మరియు రక్తపోటు ఒక్క దానితో లేదా రెండిరటి కలయికతో బాధపడుతున్నారు మరియు మిగిలిన సగం భవిష్యత్తులో అసంక్రమిత వ్యాధుల యొక్క గణనీయమైన ప్రమాదంలో ఉన్నారు.32% మందికి హైపర్‌టెన్షన్ లేదా డయాబెటిస్, 21% మందికి డయాబెటిస్ మరియు హైపర్‌టెన్షన్ రెండూ ఉన్నాయి, 8% మంది విక్రేతలు డెనోవో, తెలియని మధుమేహం లేదా రక్తపోటు ఉన్నట్లు కనుగొనబడిరది.ఆసక్తికరంగా, పైన పేర్కొన్న కేసులలో 25%, మెటబాలిక్ సిండ్రోమ్ అని పిలువబడే పరిస్థితిని కలిగి ఉంది

# 24న జాబ్ మేళాకు ఇంటర్వ్యూలు

ఎల్బీనగర్ మేజర్ న్యూస్ :ఈనెల 24న పలు ప్రవేట్ సంస్థల్లో నియామకాల కోసం అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కార్యాలయ అధికారి జి.జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 24న ఉదయం 10 గంటలకు టీఎంఎస్ఎస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల, కర్మన్ ఘాట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నందు జరిగే ఎంపిక ప్రక్రియకు నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 24/7, గూగుల్, హెల్దీఎఫ్సీ, ఐకేఎస్ హెల్త్, కేర్, ఒలివా, ముత్తూట్ ఫైనాన్స్ వంటి ప్రైవేట్ కంపెనీల్లో పనిచేయాల్సి ఉంటుందని వెల్లడించారు. 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని, టెన్త్ నుండి పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని, వేతనాలు రూ. 14వేల నుండి రూ.30 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సెల్ నెం: 9063858341, 9000539559 లలో సంప్రదించాలని కోరారు.

## భారతదేశంలోని విద్యార్థులకు బ్యాచిలర్ ఆఫ్ డిజిటల్ బిజినెస్ డిగ్రీని ప్రవేశపెట్టనున్న యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా

జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): యాక్సెంచర్తో మా సహకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారాలకు అవసరమైన అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాలపై మాకు విలువైన అంతర్దృష్టులను అందించిందని యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా వైస్ ఛాన్సలర్, ప్రెసిడెంట్, ప్రొఫెసర్ డేవిడ్ లాయిడ్ పేర్కొన్నారు. యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా కొత్త బ్యాచిలర్ ఆఫ్ డిజిటల్ బిజినెస్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ను రూపొందించడానికి ఆస్ట్రేలియాలోని యాక్సెంచర్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తాము దీనితో డిజిటల్ బిజినెస్ డిగ్రీ యొక్క కంటెంట్ను రూపొందించామని, మనసు. డిజిటల్ ఎకానమీకి సాంకేతికత, వ్యాపారాన్ని మిళితం చేసే ప్రత్యేక నైపుణ్యం అవసరం, రేపటి, నేటి నాయకులను నిర్మించడం ప్రారంభించాలని, వారి అధ్యయనాలలో మొదటి రోజు నుండి వాస్తవ-ప్రపంచ అనుభవానికి విద్యార్థుల ప్రాప్యతను నొక్కిచెబుతూ, ప్రొఫెసర్ లాయిడ్ పేర్కొంటున్నారు. ప్రపంచంలోని ప్రముఖ వృఎత్తిపరమైన సేవల కంపెనీలలో ఒకదాని నుండి ఉత్తమ అభ్యాసం, అంతర్దృఎష్టి ద్వారా తెలియజేయబడుతుంది. విద్యార్థులు అమూల్యమైన నైపుణ్యాలను పొందుతారు, కేవలం ఉత్తమమైన వారితో చదువుకోవడం, కానీ ఉత్తమమైన వారి నుండి కూడా నేర్చుకోవడం. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నెట్వర్కింగ్, ఇంటర్న్షిప్ అవకాశాలు, అలాగే అత్యుత్తమ పనితీరు కనబరిచిన మొదటి సంవత్సరం అంతర్జాతీయ విద్యార్థులకు స్కాలర్షిప్లు కూడా ఉన్నాయి. స్థిరమైన వ్యాపార విలువను అందించడానికి డిజిటల్ టెక్నాలజీల సామర్థ్యాన్ని అన్లాక్ చేయగల భవిష్యత్ వ్యాపార నాయకులను తయారు చేయడం దీని లక్ష్యం. అంతర్జాతీయ అధ్యయన అవకాశాలపై ఆసక్తి ఉన్న సంభావ్య విద్యార్థులకు డిగ్రీని ప్రోత్సహించడానికి యూనివర్శిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా నుండి ఒక బృఎందం ప్రస్తుతం భారతదేశాన్ని సందర్శిస్తోంది.

## జూబ్లీహిల్స్‌లో ముంబై ఫ్రీడమ్ ట్రీ హెూమ్ డెకర్, ఫర్నీచర్ స్టోర్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముంబైకి చెందిన ప్రియమైన డిజైన్ బ్రాండ్ ఫ్రీడమ్ ట్రీ ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రారంభమైంది. ఫ్రీడమ్ ట్రీలో గృహాలంకరణ, ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్, హ్యాండ్‌క్రాఫ్ట్ ఫర్నిచర్ కలవు. ఈ ప్రత్యేకమైన, స్ఫూర్తిదాయకమైన కాన్సెప్ట్ స్టోర్‌లోకి అడుగు పెడితే ఇక్కడ ఇల్లు లేదా ఆఫీసు కోసం అంతులేని అద్భుతమైన అలంకరణ ఎంపికలతో ప్రకాశవంతమైన రంగులు స్వాగతం పలుకుతాయి. ఫ్రీడమ్ ట్రీ ఒకే సమయంలో ఆధునిక పారిశ్రామిక అనుభూతి, వెచ్చని సాంప్రదాయ గృహ ప్రకంపనలతో గ్రౌండ్ ఫ్లోర్ స్థలంలో ఉంది. మీరు లోతైన ఆకుపచ్చ చెక్క, గ్లాస్ ప్యానెల్‌లతో కూడిన వెలుపలి భాగం గుండా వెళుతున్నప్పుడు, పచ్చి, సమకాలీన అనుభూతితో విశాలమైన ఫోయర్ మీకు స్వాగతం పలుకుతుంది. ఇంటిలోని ప్రతి గదికి సంబంధించిన సెట్టింగ్‌లతో స్టోర్ ఏర్పాటు చేయబడింది. లివింగ్, డైనింగ్, బెడ్‌రూమ్ సెట్టింగ్‌లు తాజా సీజనల్ ఫర్నిషింగ్, సెరామిక్స్ కలెక్షన్‌లను ప్రదర్శిస్తాయి. బయట పచ్చదనం ఇంటిలోని వెచ్చదనాన్ని సూచించే గత గాజు ముఖభాగాలు, కోణీయ కాంక్రీటు ద్వారా నడవండి. కుషన్లు, బెడ్‌లినెన్, రగ్గులు, బట్టలు, డెకర్, లైటింగ్ వంటి సంతకం ఫ్రీడమ్ ట్రీ వర్గాలకు ప్రత్యేక ప్రదర్శనలను అన్వేషించండి. రుచికరమైన చేతితో పెయింట్ చేయబడిన సిరామిక్స్ ఆశ్చర్యంతో కూడిన చిన్న వార్డ్‌రోబ్‌తో పేర్చబడిన వంటగది, ప్రకాశవంతమైన రంగులు, ప్రింటెడ్ రిసార్ట్ షర్టులు కలవు. ఫ్రీడమ్ ట్రీ విస్తృతమైన పరిశీలనాత్మక కలర్ డిజైన్ ఫర్నిచర్, టేబుల్‌వేర్, టెక్స్‌టైల్స్, ఫ్లోర్ వాల్ కవరింగ్‌లు, లైటింగ్, ఇంటి సువాసనలు ఇతర గృహాలంకరణ ఉపకరణాలను అందిస్తుంది.

# హఫీజ్ పేట, కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్,గోకుల్ ప్లాట్స్‌లో కొన్ని అక్రమ కట్టడాలకు ఫైర్ సేఫ్టీ ఎలా?



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ నగర పరిధిలో ఎన్నో అక్రమ కట్టడాలు వాటికి జిహెచ్‌ఎంసి పర్మిషన్ ఉండవు, మరికొన్నిటికీ రిజిస్ట్రేషన్ ఉండవు ఇలా వందల కొద్ది కట్టడాలు లక్షల కొద్ది జనాభా నివసిస్తున్నకొన్ని ప్రాంతాలు, వీటన్నిటిలో ఫైర్ సేఫ్టీ ఉండదు. ఒక్కదానికి మరొకటి ముడిపడి ఉండడంవల్ల ప్రతి ఒక్కదానికి పర్మిషన్లు అవసరం సేఫ్టీ అవసరం అలాగే జిహెచ్‌ఎంసికి ఆదాయము అవసరం, అలా కాకుండా కొంతమంది వ్యక్తులు తమ సొంత లాభాల కోసం డబ్బులు సంపాదించడమే పరమావధిగా పెట్టుకుని నిత్యం అక్రమాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటారు. జిహెచ్‌ఎంసి లో అడుగడుగునా అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. ఈ పర్యవేక్షణ కేవలం డబ్బుల కోసంమాత్రమే హఫీజ్ పేట, కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్, శేర్లింగంపల్లి నియోజకవర్గం చివరిలో ఒక వ్యక్తి దాదావు పది అపార్ట్మెంట్లు కట్టాడు . ఈ అపార్ట్మెంట్లో రిజిస్ట్రేషన్ కావు కేవలం నోటరి రాసుకొని కొనుక్కోవాల్సిందే, అంటే ఈ బిల్డింగులకు పర్మిషన్లు ఉండవు, కానీ కరెంట్ మీటర్ వస్తుంది, వాటర్ పైపు వస్తుంది, ఫైర్ సేఫ్టీ ఉండదు .ఎందుకంటే ప్రభుత్వ అనుమతితో కట్టిన బిల్డింగులు కాదు కాబట్టి, మరి వీటిపై ఎవరు చర్య తీసుకుంటారు ఎవరు చర్య తీసుకోరు, ఆ బిల్డర్ ఇచ్చే డబ్బులు చేతిలో పెట్టుకొని వెళ్ళిపోతారు ,నిజానికి అక్రమ కట్టడాలలోనూ పరిమిషన్ తీసుకుని కట్టే బిల్డింగుల్లోను ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యం దీన్ని ఎంతమంది పాటిస్తున్నారు . ఎవరు పరిశీలించారు. జిహెచ్‌ఎంసి ఉద్యోగులు కేవలం జీతాల కోసం డ్యూటీలు చేయడం లేదా లంచాల కోసమే

## ఎత్తుతో సంబంధం లేకుండానే!

## ఫైర్ సేఫ్టీని క్షేత్రస్థాయిలో పరిశీలించే వారు ఎవరు?

డ్యూటీలు చేస్తున్నారు అనేది స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే అనుమతులు లేని బిల్డింగులు కట్టకుండా ఆపడం వారివంతైనప్పటికీ చూసి చూడకుండా వదిలేయడం కూడా వారికి పరిపాటయిపోయింది దీనివల్ల ఫైర్ సేఫ్టీ జరిగినప్పుడు జరిగే ప్రాణ నష్టం ఎవరు తీరిగిస్తారు, అని ఎవరు అడుగుతారు, మేయరా, కమిషనర్ రా! ముఖ్యమంత్రి అడుగుతారా, అడిగితే ఇన్ని సమస్యలు రావు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ గురించి దాని వివరాల గురించి తెలుసుకుంటే అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ప్రస్తుతం 15 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న (ఐదంతస్తులు) వాణిజ్య నిర్మాణాలు, 18 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు (ఆరు అంతస్తులు) ఉన్న భవనాలకు మాత్రమే అగ్నిమాపక ఏర్పాట్లు అవసరం. కానీ, బోయిన్‌పల్లి, రాణిగంజ్, తాజాగా సికింద్రాబాద్‌లో అగ్ని ప్రమాదాలు జరిగిన భవనాలు 15 మీటర్లు, అంతకంటే తక్కువ ఎత్తు ఉన్నవే. అక్రమంగా సెల్లార్, సిల్ట్ ప్లస్ నాలుగంతస్తులుగా నిర్మించిన రూబీ లాడ్జ్ భవనమూ 15 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు లేదు. భవన యజమానులు వ్యూహాత్మకంగా ఈ తరహా భవనాలను నిర్మిస్తున్నారు. ఐదంతస్తుల కంటే ఎక్కువ ఎత్తు నిర్మిస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఎన్‌వోసీ ఇస్తారు. అప్పుడు సెట్ బ్యాక్‌లు లేకపోవడం; అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించిన విషయం బయటకు వస్తుందని ముందు జాగ్రత్త తీసుకుంటున్నారు. స్థానిక పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను మేనేజ్ చేసుకొని నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఉండే ఈ భవనాల్లోనే అగ్ని ప్రమాదాలు సంభవించి ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే, నివాసేతర భవనాలన్నింటికీ అగ్నిమాపక ఏర్పాట్లు తప్పనిసరి చేస్తూ ఫైర్ లైసెన్స్ తీసుకునేలా చట్టాన్ని సవరించాలని త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. ఇలా జరిగితే జిహెచ్‌ఎంసి కొచ్చే ఆదాయం పెరుగుతుంది ప్రజలు ప్రాణాలు పోగొట్టుకోకుండా సేఫ్టీ గా ఉంటారు లంచగొండి అధికారులు తగ్గుతారు రాజకీయ నాయకులు తగ్గుతాయి ఇల్లు కట్టుకునే వారికి ప్రశాంతత మిగులుతుంది అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తే బావుంటుందని ప్రజల అభిప్రాయం.

# ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి : ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాల ఐక్యతతో కాలనీల అభివృాఎద్ధి మరింత సాధ్యమని, సంక్షేమ సంఘం సభ్యులందరూ కలిసి కాలనీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని బావు నగర్ కు చెందిన సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐకమత్యంతో ఉంటూ ఎటువంటి సమస్యలున్నా తన దృాఎష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్లు పెంటయ్య ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, ప్రెసిడెంట్ జగదీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృాఎష్ణ యాదవ్, వైస్ ప్రెసిడెంట్స్ పోచయ్య, బాబు, ఎల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు మచ్చేందర్, నరహరిరావు, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, బెనర్జీ, మధుసూదన్, లక్ష్మణ్ గౌడ్, ట్రెజరర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలకు సర్టిఫికెట్‌లు, గుర్తింపు కార్డులను జారీ చేయాలి

## - అనాథల హక్కుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.వెంకటయ్య



హిమాయత్‌నగర్ (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని అనాథలకు సర్టిఫికేట్‌లు, గుర్తింపు కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం జీవో, 28, 124లు జారీ చేసినప్పటికీ రాష్ట్రంలోని చాలా మంది తహసీల్దార్‌లు ఈ విషయంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అంజలి తెలంగాణ అనాథ హక్కుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బొక్క వెంకటయ్య ఆరోపించారు. అనాథలకు గుర్తింపు కార్డులు, సర్టిఫికేట్‌లు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తహసీల్దార్‌లకు అవగాహన లేకపోవడంతో ఇటీవల ఒక అనాథ, తాండూరు తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి అనాథ సర్టిఫికేట్ కోసం అభ్యర్థించగా అందుకు వారు నిరాకరించారని అన్నారు. కొన్ని తహసీల్దార్ కార్యాలయాలలో అనాథలకు ధృవీకరణ పత్రాలు ఇవ్వబడవని పేర్కొంటూ దరఖాస్తులను తిరస్కరించారని అన్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయం అర్హులైన దరఖాస్తుదారులకు అనాథ సర్టిఫికేట్‌లను జారీ చేసిందని, అనాథలందరికీ రాష్ట్ర అనాథల అధ్యక్షుడిగా ఉన్నందున తాను అనాథ సర్టిఫికేట్‌ల జారీలో నిరాకరించినందుకు అర్హులైన అభ్యర్థుల నుండి అనేక దరఖాస్తులను స్వీకరించానని తెలిపారు. కొద్దిమంది తహసీల్దార్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు అనాథలకు వారి సమస్యలను వినడానికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని, అనాథల ఆస్తులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అర్హులైన దరఖాస్తుదారులకు అనాథ ధృవీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌లు, ఆర్.డి.వో.లు, తహసీల్దార్‌లకు ఆదేశాలిచ్చి, రిమైండర్‌లు జారీ చేసి, భూములను ఆక్రమించడానికి ప్రయత్నించిన అక్రమ భూ కబ్జాదారులపై చర్యలు తీసుకునేలా తహసీల్దార్‌లను ఆదేశించాలని కోరారు.

# గ్రేటర్ ఎన్నికల్లో బండి సంజయ్ ఇచ్చిన హామీల సంగతేంటి

- ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పాదయాత్రనా
- ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి కార్పొరేటర్ల విఫలం
- టి. పిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃజిహెచ్ఎమ్‌సి ఎన్నికలలో తమ పార్టీ కార్పోరేటర్లను గెలిపించి అధికారం కట్టబెడితె వరద బాధితులకు ఇంటికి 25 వేలు ఇస్తామని, వరదలో కారు - మోటారు వాహనం పాడైతె కొత్త వాహనాలు ఇస్తామని బిజెపి పక్షాన హామీ ఇచ్చిన బండి సంజయ్ హామీలు ఏమయ్యాయని వాటి సంగతేంటి అని టీ పిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభా కర్‌రెడ్డి ప్రశ్నిం చారు. నగరంలో ట్రాఫిక్ పోలీ సులు చలాన్లు వేస్తు యువతను వేదిస్తున్నం దున తాము అధికా రంలోకి వస్తే ఆ చలాన్లు తామే కడతామని చెప్పారని, అసలు ట్రాఫిక్ చలాన్ల వ్యవస్థనే రద్దు చేస్తామన్న ఆయన తన హామీల కోసం ఒక్క సారైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చారా అంటూ జక్కిడి ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో ప్రజల్లోకి రావడం విడ్డూరంగా ఉందని ఆయన చెప్పారు. ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి నగర శివారు ప్రాంత ఓటర్లను ఆకర్షించారని గుర్తు చేశారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి గ్రేటర్ ప్రజలను మోసగించిన బండి సంజయ్ ఏ ముఖం పెట్టుకొని ప్రజా సంగ్రామ యాత్ర పేరిట ప్రజల మద్యకు వస్తున్నారో చెప్పాలని జక్కిడి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ పరిధిలో నాలుగు సీట్లున్న బిజెపికి 42 స్థానాలను ప్రజలు కట్టబెట్టరంటె బండి సంజయ్ ఇచ్చిన తొండి హామీల వల్లనేనని జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చినా అమలు చేయలేమని తెలిసినా కూడా ప్రజలను మభ్య పెట్టి గ్రేటర్ ఎన్నికల్లో ఓట్లు సంపాదించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో 11 మంది కార్పోరేట స్థానాలకు గాను పది స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే వారు సాధించింది ఏమీ లేదని జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మండి పడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమయ్యారని, బిజెపి అద్యక్షుడు బండి సంజయ్, తాను అమలు చేయలేని హామీలను ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజలకు క్షమాపణ చెప్పాలని పాదయాత్ర విరమించుకోవాలని ఆయన మండి పడ్డారు.

# సమాజానికి స్నేహ హస్తం పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ః మధువాకిటి రచించిన ప్రజాసంబ ంధాల వేదిక సమాజానికి స్నేహ హస్తం వ్యాసాల సంపుటి రవీంద్రభారతిలో ఆవిష్కరణ సభ జరిగింది తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కేవీరమణాచారి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయితను అభినందించారు. ఇంటినుంచే ప్రజాసం బంధాలు మొదలవుతాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ ఫేక్ న్యూస్‌లతో సోషల్‌మీడియా ప్రమాదకరంగా ఉందని, గాడ్సేను కూడా కొలిచేలా సమాజాన్ని మారుస్తుందని ఆవేదన వ్యక్తంచేసారు. నెహ్రూ, గాంధీ,స్వతంత్ర సమరయోధుల త్యాగాలను సోషల్‌మీడియా చిన్నగా చూపుతుందన్నారు. ప్రజాసంబంధాలపై రచయిత రాసిన పుస్తకాన్ని అభినందించారు.

# ఆనందోత్సాహాలతో మధ్య బతుకమ్మ వేడుకలు

## కృష్ణవేణి కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటనున్నాయని, తొమ్మిది రోజుల పాటు రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలు ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకుంటారని దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృాఎష్ణవేణికృాఎష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డీపీపల్లి 9వ వార్డులో బతుకమ్మ చీరలను పంపిణీ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృాఎష్ణవేణికృాఎష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృాఎష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మహిళకు పండుగ కానుకగా తెరాస ప్రభుత్వం చీరలను అందజేస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృాఎతిక వైభవాన్ని చాటి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట ప్రజలు బతుకమ్మ పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహింస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బోగేశ్వర్లు, కౌన్సిలర్ మహేందర్ యాదవ్, దుండిగల్ మున్సిపల్ తెరాస మహిళా విభాగం అధ్యక్షురాలు మనోజ, అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఎల్‌బి నగర్ పరిధిలో ఈ క్రింది డివిజన్‌లకు విలేఖరులు కావలెను
గడ్డిఅన్నారం, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్, మన్సూరాబాద్, హయత్‌నగర్, లింగోజిగూడ, చంపాపేట్, హస్తినపురం
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు
బి. కిరణ్ కుమార్ - 8523075468
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

సూర్య
www.suryaa.com
కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో విలేకరులు కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072